పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (ఆం.ప్ర)
MISSION FOR ELIMINATION OF POVERTY IN MUNICIPAL AREAS
Department of Municipal Administration & Urban Development, GoAP

శ్రీ పి. చిన్న తాతయ్య
మిషన్ డైరెక్టర్
ఆంధ్ర ప్రదేశ్ మెప్మా
గుంటూరు

శ్రీయుత పథక సంచాలకులు
మెప్మా అన్ని జిల్లాల వారికి మరియు విశాఖ మునిసిపల్
కార్పొరేషన్ మరియు పథక అధికారి, విజయవాడ
మునిసిపల్ కార్పొరేషన్..

ఆర్.సి.నెం.211/2015/E1, తేది .06.2017.

ఆర్యా,

విషయము : సిబ్బంది – ఆంధ్ర ప్రదేశ్ మెప్మా – క్షేత్ర స్థాయి సిబ్బంది – నూతనముగా Technical Experts పోస్టుల నియామకం – ప్రస్తుతం పనిచేయుచున్న క్షేత్ర స్థాయి సిబ్బంది బదిలీలకై – మార్గదర్శకములు – జారీ – గురించి.

సూచిక : ఈ కార్యాలయపు లేఖ ఇదే నెం. తేది 26.05.2017.

--ooOoo--

పై సూచిక ద్వారా నూతనముగా నియామకము జరుగు Technical Experts (సాంకేతిక అనుభవజ్ఞులు) మరియు కమ్యూనిటీ ఆర్గనైజర్లకు స్థానములు కేటాయించు విషయములో మరియు ప్రస్తుతము పనిచేయుచున్న క్షేత్ర స్థాయి సిబ్బంది బదిలీలకు సంబందించి మార్గదర్శకములు జారీ చేయబడివున్నవి.

మరియు పై మార్గదర్శకములకు కొనగింపుగా DPMUలలో మరియు ULBలలో పనిచేయుచున్న డేటా ఎంట్రీ ఆపరేటర్ల బదిలీలకు సంబందించి ఈ దిగువ తెలిపిన మార్గదర్శకములు జారీ చేయడమైనది.

**డేటా ఎంట్రీ ఆపరేటర్లు** :

1. ప్రస్తుతము పనిచేయుచున్న **డేటా ఎంట్రీ ఆపరేటర్లు** వారి యొక్క సొంత పట్టణములలో (town) పనిచేయరాదు. (Native Town/Municipality)
2. సొంత పట్టణము కాకున్నను ఒకే పట్టణములో 5 సంవత్సరములు అంతకు మించి పనిచేయుచున్న సిబ్బందిని తప్పని సరిగా బదిలీ చేయవలెను. ఎటువంటి మినహాయింపులు ఇవ్వరాదు.
3. కావున పై తెలిపిన సిబ్బంది నుండి 3 పట్టణములకు ఆప్షన్ తీసుకొని అందులో ఒక పట్టణమునకు వారిని కేటాయించవలెను.

**GVMC మరియు VMC లలో సంబంధిత కార్పొరేషన్ల ద్వారా ఎంపిక కాబడిన వారికి సంబందించి ప్రత్యేకంగా సర్క్యులర్ ఇవ్వబడును.**

కావున, జిల్లాలలోని అందరు పథక సంచాలకులు, విశాఖ మునిసిపల్ కార్పొరేషన్ మరియు పథక అధికారి, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ వారు డేటా ఎంట్రీ ఆపరేటర్ల బదిలీల విషయములో పై మార్గదర్శకములు తప్పక పాటించుచూ క్షేత్ర స్థాయి సిబ్బంది బదిలీలు జరుపవలసినదిగా ఆదేశించడమైనది.

(శ్రీయుత మిషన్ డైరెక్టర్ వారి అనుమతి పొందినది)

తమ విశ్వసనీయ,

మిషన్ డైరెక్టర్ వారి తరపున